www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 13 | సంచిక : 263 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 12, శుక్రవారం,డిసెంబర్,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 263 | Rangareddy | Editor : Yela.Purushotham | 12, Friday, December, 2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ఆశీర్వదించి గెలిపిస్తే,ప్రజలకి సేవ చేస్తా: ఉమ్మడి సర్పంచ్ అభ్యర్థి దండా రంగయ్య

• ప్రచారంలో బ్రహ్మరథం పడుతున్న రాజేశ్వరపురం ప్రజలు



ఖమ్మం,(నగర నిజం బ్యూరో) డిసెంబర్ 11..గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపిస్తే,ప్రజలకి సేవ చేస్తూ,గ్రామాన్ని రాజేశ్వరపురం అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని రాజేశ్వరపురం సర్పంచ్ అభ్యర్థి దండా రంగయ్య తెలిపారు...నేలకోండపల్లి మండలంలోని రాజేశ్వరపురం సర్పంచ్ గా పోటీ చేస్తున్న ఆయన ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. కార్యకర్తలు,మద్దతుదారులతో కలిసి గురువారం గ్రామంలో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గెలిచిన వెంటనే అభివృద్ధి ని ముందుకు తీసుకుపోతానని కత్తెర గుర్తుకి ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా ప్రతి వార్డులో తనకి గ్రామస్తులు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు.తనను గెలిపిస్తే ప్రభుత్వ పథకాలను గ్రామంలోని ప్రజలందరికీ పారదర్శకంగా అందజేస్తానని గ్రామంలో ప్రజలు ఆశీస్సులతో తన గెలుపు నల్లేరు పై నడకేనని రంగయ్య ధీమా వ్యక్తం చేశారు.. ఈ ప్రచారంలో భారీగా ప్రజలు వార్డు అభ్యర్థులు,పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నగరనిజం

# జిల్లా అనుబంధం


## బొడిగె కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో వైభవంగా 18వ మహా పడిపూజ



చంపాపేట్, 11 డిసెంబరు, (నగర నిజం) :చంపాపేట్ సామ నర్సింహారెడ్డి గార్డెన్లో బొడిగె కార్తీక్ గౌడ్ నిర్వహించిన 18వ మహా పడిపూజ భక్తి పూర్వకంగా అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాలు వేద మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయ రీతిలో నిర్వహించారు.ఈ మహా పడిపూజకు ముఖ్య అతిథులుగా ఐఎస్ సదన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్న సురేందర్ రెడ్డి హాజరై అయ్యప్ప ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రసాదాల పంపిణీ జరిపారు. దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేక అలంకరణ, దీపాలంకరణ ఆకట్టుకుంది.స్థానికులు, భక్తులు కలిసి నిర్వహించిన సేవాకార్యక్రమం కూడా విశేషంగా నిలిచింది. ప్రతి సంవత్సరం నిర్వహించే మహా పడిపూజను మరింత ఘనంగా చేయాలని నిర్వాహకులు తెలిపారు.

## మొదటి దఫా ఎలక్షన్స్‌లో 84.28 పోలింగ్ నమోదైంది

• యాదాద్రి జిల్లాలో అత్యధికంగా 92.88 ఓటింగ్




హైదరాబాద్ డిసెంబర్ 11 (నగరనిజం న్యూస్ )తెలంగాణలో తొలి విడత జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు పోటెత్తారు. 45,15,141 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఫలితంగా మొదటి దఫా ఎలక్షన్స్‌లో 84.28 పోలింగ్ నమోదైంది. యాదాద్రి జిల్లాలో అత్యధికంగా 92.88 ఓటింగ్ నమోదైంది. భద్రాద్రి జల్లా కొత్తగూడెంలో అత్యల్పంగా 71.79 శాతం ఓటింగ్ రిజిష్టరైంది. ఆశ్చర్యంగా.. తొలి విడతలో మూడు సర్పంచి స్థానాలు లాటరీ ద్వారా తేలాయి.యాదాద్రి జిల్లా లక్ష్మక్కపల్లిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతిచ్చిన అభ్యర్థులకు 148 ఓట్లు వచ్చాయి. దాంతో, విజేతను తేల్చడం కోసం అధికారులు లాటరీ తీశారు. లాటరీలో బీఆర్ఎస్ అభ్యర్థి ఇండ్ల రాజయ్య సర్పంచ్‌గా ఎంపికయ్యారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం సూరం పల్లిలోనూ లాటరీ తప్పలేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు సమానంగా 276 ఓట్లు వచ్చాయి. లాటరీ తీయగా బీఆర్ఎస్ బలపరిచిన మైలారం పోచయ్య సర్పంచ్ అయ్యారు.రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం చిన్న ఎల్క చెర్లలో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు 212 ఓట్లు వచ్చాయి. రీకౌంటింగ్‌లోనూ ఇద్దరికీ సమాన ఓట్లు రావడంతో అధికారులు.. టాస్ వేశారు. టాస్‌లో.. కాంగ్రెస్ అభ్యర్థి మరాఠి రాజ్‌కుమార్‌ను అదృష్టం వరించింది. ఇక రేగోడ్ మండలం కొండాపూర్‌లో ఒక్క ఓటు తేడాతో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి బేగరి పాండరి గెలుపొందారు.

## సర్పంచ్ అభ్యర్థిగా తలారి లక్ష్మీ బాలయ్య గెలిపించాలని ఇంటింటి ప్రచారం..



మొయినాబాద్,11 డిసెంబర్ (నగర నిజం): చిన్న మంగళారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తలారి లక్ష్మి బాలయ్యను కత్తెర గుర్తుకు ఓటు వేసిగెలిపించాలని ఇంటింటి ప్రచారంలో అభ్యర్థి విజ్ఞప్తి చేస్తున్నారు. మండల పరిధిలోని చిన్న మంగళారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న తలారి లక్ష్మి బాలయ్య చిన్న మంగళారం వీరన్నపేట గ్రామాలలో మహిళలు నాయకులు యువకులతో కలిసి పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా బలం బలగం మీరేనని నిరంతరం గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు గ్రామంలో సమస్యలు లేకుండా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు ప్రజలు ఆదరించి సర్పంచ్గా గెలిపిస్తే పాలకులుగా కాకుండా సేవకునిగా పనిచేస్తారని తెలిపారు గ్రామ అభివృద్ధి ప్రజాసేవే లక్ష్యంగా సర్పంచి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఇందుకు ప్రజలందరూ సహకరించి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తారని కోరుతున్నానని తెలిపారు ప్రజల ఆశీర్వాదమే నా గెలుపుకు నిదర్శనమని అన్నారు గ్రామాన్ని అని రంగాలలో అభివృద్ధి చేసి మండలంతో పాటు జిల్లా రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారంతో కృషి చేస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కు జై కొట్టింది లగచర్ల

• సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్ లో చెదు అనుభవం
• కాంగ్రెస్ మద్దతుదారురాలు, సర్పంచ్ అభ్యర్థి ఆత్మహత్యా యత్నం



మహబూబ్‌నగర్ డిసెంబర్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ) : సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్ లో భూమి కోసం పోరాటం చేసిన లగచర్ల బీఆర్ఎస్ కు జై కొట్టింది. అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టిన అక్కడి గిరిజనులు తమకు ఆపదగా నిలిచిన బీఆర్ఎస్‌కు జేజేలు పలికారు. దుద్యాల మండలంలోని సత్తారుకుంట తండాలో మూడవత్ పూజ , రోటిబండ తండాలో రుక్కమ్మ బీఆర్ఎస్ మద్దతుతో విజయం సాధించారు.లగచర్ల, హకీంపేట గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ ఎదురీదుతుంది. సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ ఇక్కడి భూములను చెరబడుతూ గిరిజనులను తరిమికొట్టే విధంగా ఫార్మ క్లస్టర్‌కు బీజం వేసిన దానిపై లగచర్ల చారిత్రాత్మక పోరాటం జాతీయస్థాయిని ఆకర్షించింది.ఈ పోరాటం నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యుల స్థానాలను బీఆర్ఎస్ మద్దతుదారులే గెలుపొందారు. ఇక్కడి భూభాధితుల పోరాటానికి మద్దతు పలికిన బీఆర్ఎస్‌కు గిరిజన తండాలు జై కొట్టాయి. ఇప్పటికే రెండు చోట్ల సర్పంచ్ స్థానాలను బీఆర్ఎస్ మద్దతుదారులు గెలుపొందగా మరో రెండుచోట్ల విజయం వైపు దూసుకెళుతున్నారు.కాంగ్రెస్ మద్దతుదారురాలు, సర్పంచ్ అభ్యర్థి ఆత్మహత్యా యత్నంసీఎం నియోజకవర్గంలో కాంగ్రెస్ మద్దతుదారురాలిగా పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం కలకలం సృష్టించింది. కొడంగల్ మండలంలోని కాజా అహ్మద్‌పల్లిలో లో సర్పంచ్ అభ్యర్థిగా (కాంగ్రెస్)పోటీ చేసిన తెలుగు లక్ష్మి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం సంచలనంగా మారింది. ఆమె ఎందుకు అగాయిత్యానికి పాల్పడిందో వివరాలు తెలియాల్సి ఉంది.


## ఖమ్మం జిల్లాలోనే మన నేలకొండపల్లి నీ అదర్శ గ్రామ పంచాయతీ గా తీర్చిదిద్దుతా శ్రీలత పసుపులేటి హామీ



**ఖమ్మం: (నగర నిజం బ్యూరో) డిసెంబర్ 11,మేజర్ గ్రామపంచాయతీ నేలకొండపల్లి తెలుగుదేశం పార్టీ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శ్రీలత పసుపులేటి గుర్తు బ్యాట్ గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని నేలకొండపల్లి టౌన్ లో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అభ్యర్థలు వాడవాడలా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.బ్యాట్ గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించగలరు**

## జల కాలుష్యంకి శాశ్వత పరిష్కారం అందించాలి

• హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ అండ్ సీవరేజ్ బోర్డ్ కు 133.5 కోట్లరూపాయల నిధులు మంజూరు చేయాలి
• కేంద్ర జల శక్తి మంత్రివర్యులు సిఆర్ పాటిల్ ను కలిసిన ఎంపి ఈటల రాజేందర్



న్యూ డిల్లీ డిసెంబర్ 11 (నగరనిజం న్యూస్ )జల కాలుష్యంకి శాశ్వత పరిష్కారం అందించాలని కోరుతు కేంద్ర జల శక్తి మంత్రివర్యులు సిఆర్ పాటిల్ ను మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ కలిసిన వినతి పత్రం సమర్పించారు.హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాలు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. బహుళ అంతస్తులు భవనాలు నిర్మించడం వల్ల జన సాంద్రత పెరిగింది. కానీ ఎప్పుడో నిర్మించిన మురుగునీటి పారుదల వ్యవస్థ మాత్రమే ఉండడం వల్ల నిత్యం డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో పాటు చెరువులలోకి, నదులలోకి ఈ మురుగు నీరు చేరటం వల్ల అవి కలుషితం అవుతున్నాయి. మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో ఈ సమస్య ఎక్కువగా ఉంది. కొత్తగా ఏర్పడుతున్న కాలనీలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది. జల కాలుష్యం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. దీనికి శాశ్వత పరిష్కారం అందించాల్సిన అవసరం ఉంది. ద్వారా హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ అండ్ సీవరేజ్ బోర్డ్ కు 133.5 కోట్లరూపాయల నిధులు మంజూరు చేయాలని కోరారు.

# ప్రజాధనంతో ఫుట్‌బాల్ ఆడుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి

- ఎవడబ్బ సొమ్మని రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసారు
- ఉంటే సీఎం, మంతులు గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా ఫుట్ బాల్ మ్యాచ్ అనడం సిగ్గుచేటు
- రూ.వంద కోట్లకు పైగా జనం సొమ్మును ఖర్చు చేస్తున్నపుడు క్యాబినెట్ అనుమతి అవసరం లేదా
- నిప్పులు చెరిగిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



హైదరాబాద్ డిసెంబర్ 11 (నగరనిజం న్యూస్ ప్రజాధనంతో ఫుట్‌బాల్ ఆడుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఎవడబ్బ సొమ్మని రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసారని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఎవడబ్బ సొమ్మని సీఎం రేవంత్ రెడ్డి తన ఫుట్ బాల్ సరదా కోసం రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు ఇది ముమ్మాటికీ ఆర్థిక నేరమే నన్నారు. ప్రజాధనంతో ఫుట్‌బాల్ ఆడుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు నిన్ను ఫుట్ బాల్ ఆడుకుంటారని హెచ్చరించారు. సీఎం ఫుట్ బాల్ సరదా కోసం రూ.100 కోట్లకుపైగా ఖర్చు పెట్టడం ప్రజాధనం దుర్వినియోగం కాదా ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో మెస్సీతో ఫుట్ బాల్ మ్యాచ్ ఆడడానికి ప్రభుత్వం రూ.ఎన్ని కోట్లు ఖర్చు చేస్తోందో, ఏ యో శాఖల నుంచి ఖర్చు చేస్తోందో, ఎందుకు ఖర్చు చేస్తోందో సీఎం వివరణ ఇవ్వాలి. సీఎం రేవంత్ టీమ్ ను సింగరేణి స్పాన్సర్ చేస్తోందని మీడియాలో చూసాను. ఈ ఫుట్ బాల్ ఆట కోసం సింగరేణి డబ్బులను ఎంత ఖర్చు చేస్తున్నారు. ఎందుకు ఖర్చు చేస్తున్నారు. ఇవే డబ్బులను సింగరేణిలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి లేదంటే కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయవచ్చు కదా ప్రభుత్వ శాఖలేవైనా దుబారా ఖర్చులు చేస్తే ను కట్టడి చేయాల్సిన సీఎం, స్వయంగా తన సరదా కోసం దుబారా చేయడం ఆర్థిక నేరమే మెస్సీ టీమ్ తో రేవంత్ టీమ్ ఫుట్ బాల్ ఆడడం వల్ల రాష్ట్రానికి వచ్చే ప్రయోజనమేంటో సీఎం చెప్పాలి. అంతర్జాతీయ ఫుట్ బాల్ దిగ్గజం లియోనిల్ మెస్సీ ఒక ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడితే, అప్పీయరెన్స్ ఫీజు కింద రూ.70 కోట్లు తీసుకుంటారని మీడియా చూసా మరి మెస్సీకి ఇచ్చే అప్పీయరెన్స్ ఫీజు ఏ ప్రభుత్వ శాఖ ఇస్తోంది. దాని వల్ల కలిగే ప్రయోజనమేంటి మెస్సీకి ఇచ్చే మొత్తంతోపాటు ఆయన వ్యక్తిగత భద్రత సిబ్బందికి వసతి, విమాన ఖర్చులను ప్రభుత్వమే భరిస్తున్నది. అంతా కలిపి రూ.వంద కోట్లకుపైగా ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. సింగరేణి, పర్యాటక, క్రీడల శాఖల నుంచి నిధులను మెస్సీ టూర్ కు మళ్లించినట్టు సమాచారం. ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ తో ఈ మూడు శాఖలకు కలిగే ప్రయోజనమేంటి దేశంలోనే అత్యుత్తమ పది క్రికెట్ గ్రౌండ్లలో ఒకటైన ఉప్పల్ స్టేడియానికి ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ తో తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. ఈ ఎగ్జిబిషన్ మ్యాచ్ కోసం ఉప్పల్ క్రికెట్ గ్రౌండును ఫుట్ బాల్ గ్రౌండుగా మార్చాలి. మ్యాచ్ ముగిసాక మళ్లీ దాన్ని క్రికెట్ గ్రౌండుగా మార్చాలి. దీని కోసం రూ.10 కోట్ల వరకు ఖర్చు కావచ్చుట. మరి ఇదంతా దుబారా కాదా, దీని వల్ల ఉప్పల్ క్రికెట్ గ్రౌండ్ నాణ్యత దెబ్బతినదా అని ప్రశ్నించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన సింగరేణి శాఖను సీఎం రేవంత్ టీమ్ కు స్పాన్సరుగా ఉండడానికి ఎందుకు అంగీకరించారో చెప్పాలి. సీఎం రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పూర్తిగా సరెండర్ అయ్యారు. భట్టి ఆర్థిక శాఖ బిల్లుల క్లియరెన్సుకు 30 శాతం కమిషన్లు తీసుకుంటున్నా సీఎం పట్టించుకోవడం లేదు. అందుకే ఇపుడు సీఎం రేవంత్ ఫుట్ బాల్ సరదా కోసం డిప్యూటీ సీఎం తన సింగరేణి శాఖ ద్వారా పూర్తిగా సహకరిస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి కాలేజీ రోజుల్లో ఫుట్ బాల్ ఆడేవారట. అప్పటి సరదా తీర్చుకోవడం కోసం ఇపుడు మెస్సీతో రాష్ట్ర ప్రభుత్వ సొమ్ముతో ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడుతున్నారు. ఒక గంటన్నర మ్యాచ్ కోసం సీఎం ముందుగా ప్రాక్టీస్ చేసుకోవడానికి మర్రిచెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో ఏకంగా ఫుట్ బాల్ గ్రౌండును ఏర్పాటు చేశారు. ఇందుకోసం రూ.ఐదు కోట్లు ఖర్చు చేశారు. ఎవడబ్బ సొమ్మని సీఎం రేవంత్ రెడ్డి తన సరదా కోసం రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి.లి రూ.వంద కోట్ల ప్రజాధనంతో నీ ఫుట్ బాల్ సరదా తీర్చుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి ... ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు నిన్ను ఫుట్ బాల్ ఆడుకుంటారు. గుర్తుంచుకో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో భాగంగానే ఈ ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ అని సిగ్గులేకుండా చెప్తున్న మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, ఈ ఫుట్ బాల్ మ్యాచ్ తో తెలంగాణ ఎలా రైజింగ్ అవుతుందో చెప్పాలి. గ్లోబల్ సమ్మిట్ జరిగింది డిసెంబరు 8,9 తేదీల్లో. ఆ సమ్మిట్ ముగిసిన నాలుగు రోజులకు ఈ ఫుట్ బాల్ మ్యాచ్ నిర్వహిస్తూ, ఈ మ్యాచ్ సమ్మిట్ లో భాగమని చెప్పేందుకు మంత్రులకు సిగ్గుండాలి. అసలు గ్లోబల్ సమ్మిట్ ప్లానింగులో ఈ ఫుట్ బాల్ మ్యాచ్ లేనే లేదు. అసలు రేవంత్ సర్కార్ రెండేళ్లు పూర్తి చేసుకున్న విషయం ఈ ఫుట్ బాల్ ప్లేయర్ మెస్సీకి తెలుసా కేరళ ప్రభుత్వం ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ నిర్వహించడం తమ వల్ల కాదని నిరాకరిస్తే, మెస్సీ ఇండియా టూర్ ను ప్లాన్ చేసిన ఈవెంట్ ఆర్గనైజేషన్ సీఎం రేవంత్ రెడ్డిని ముంబైలో కలిసి తెలంగాణలో నిర్వహించాలని కోరారు. కేంద్ర మాజీ మంత్రి సుశీల్ కుమార్ షిండే మనవరాలి పెళ్లి కోసం సీఎం రేవంత్ రెడ్డి అక్టోబరు 31న ముంబై వెళ్లినపుడు అక్కడ ఫుట్ బాల్ మ్యాచ్ ఈవెంట్ ఆర్గనైజర్లు కలిశారు. అంటే హైదరాబాద్ లో ఫుట్ బాల్ మ్యాచ్ పెట్టాలనేది నెల రోజుల క్రితం డిసైడ్ అయింది. కానీ గ్లోబల్ సమ్మిట్ మూడు నెలల క్రితం డిసైండ్ అయింది. మరి వాస్తవాలు ఇలా ఉంటే సీఎం, మంతులు గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా ఫుట్ బాల్ మ్యాచ్ అనడం సిగ్గుచేటు. సీఎం రేవంత్ తన సరదా కోసం ఫుట్ బాల్ ఆడుకునేట్టయితే, అందుకు స్పాన్సర్లను చూసుకోవాలి. కానీ సర్కార్ సొమ్ముతో ఫుట్ బాల్ ఆడడం ప్రజాధనం దుర్వినియోగం చేయడమే. బీఆర్ఎస్ సర్కార్ ఈ కార్ రేసింగ్ ఈవెంట్ ద్వారా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందంటున్న రేవంత్ సర్కార్ ... మరి ఇపుడు ఫుట్ బాల్ మ్యాచ్ ఆడడం ప్రజాధనం దుర్వినియోగం కాదా. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి శిక్షార్హుడు కాదా ఫుట్ బాల్ మ్యాచ్ నిర్వహణ కోసం ప్రజాధనం ఖర్చు చేయడంపై క్యాబినెటు భేటీలో చర్చ జరిగిందా. మరి రూ.వంద కోట్లకు పైగా జనం సొమ్మును ఖర్చు చేస్తున్నపుడు క్యాబినెట్ అనుమతి అవసరం లేదా మేం లేవనెత్తిన ఈ ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పిన తర్వాతనే ఫుట్ బాల్ మ్యాచ్ ఆడాలి. లేదంటే ఈ ఫుట్ బాల్ మ్యాచ్ కు వ్యతిరేకంగా బిజెపి నిరసన కార్యక్రమాలు చేపడుతుంది. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా రేపు హైదరాబాద్ రెడ్ హిల్స్ లోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు.

# హెయిల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో పేదలకు బ్లాంకెట్స్ పంపిణి



హైదరాబాద్ డిసెంబర్ 11 (నగరనిజం న్యూస్ )హెయిల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ సీఈవో , పోస్టినా ఫౌండేషన్ నేషనల్ ఆల్ ఇండియా ఫౌండర్ చైర్మన్ సీఈవో డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతి, పిల్లర్ మాత ఫౌండేషన్ నేషనల్ ఆల్ ఇండియా ఫౌండర్ చైర్మన్ సీఈవో పి. జగదీష్ కుమార్, మూడు సంస్థల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా పొలిటికల్ వింగ్ ఆనంద్ మురళి లావణ్య మేడ్చల్ జిల్లాలో 50 బ్లాంకెట్స్ చలికి పంచడం జరిగినది.అలాగే ఉప్పరపల్లి అత్తాపూర్ ఏరియాలో 100 బ్లాంకెట్స్ సెమీ క్రిస్మస్ పురస్కరించుకొని పంపిణీ చేయడం జరిగినదని డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమం లో పి. జగదీష్ కుమార్,జి. మధుకర్ గౌడ్, ఎం. ఆనంద మురళి, ఎం.లావణ్య బి. ప్రేమలత,ఎం.సావిత్రి,పి.కవిత,జి.శశి కుమారి, రూపా దేవి, రాజు,పి. ఉషారాణి, బి.నాగరాజు, సిహెచ్ .కళ, షరీఫ్ ఉన్నిసా, శేషు, లతా, జోస్ఫీన్, తడితరులు పాల్గొన్నారు.

# ఏఐసిసి కార్యాలయాన్ని ముట్టడించిన బిసిలు .. అక్బర్ రోడ్ లో ఉద్రిక్తం

- రోల్ మోడల్ అంటే బిసిలను మోసం చేయడమేనా.. రాహుల్ గాంధీ
- బిసిలను నయవంచన చేసిన రేవంత్ రెడ్డి ని కొనసాగిస్తే, ఆ కుట్రలో రాహుల్‌కు భాగస్వామ్యం ఉన్నట్టే
- కాంగ్రెస్‌కు నిజాయితీ ఉంటే, 42 శాతం హామీని అన్ని ఎన్నికల్లో అమలు చేయాలి
- కామారెడ్డి బిసి డిక్లరేషన్ హామీలను వెంటనే అమలులోకి తేవాలి
- జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా. ర్యాగా రుషి అరుణ్ కుమార్ డిమాండ్



న్యూ డిల్లీ డిసెంబర్ 11 (నగరనిజం న్యూస్ )బిసిలకు "42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ " జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా. ర్యాగా రుషి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయాన్ని ముట్టడించారు. గురువారం బిసిలు పెద్ద సంఖ్యలో అక్బర్ రోడ్‌లోని ఏఐసిసి కార్యాలయానికి చేరుకుని ముట్టడి నిర్వహించారు.బిసి డిమాండ్ల నినాదాలతో ప్రాంతం మార్మోగింది.ముట్టడి కారణంగా అక్కడ ఉద్విగ్న పరిస్థితి నెలకొంది.బిసి నేతలు కార్యాలయం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది.ఈ సందర్భంగా బిసి నేతలు కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు.రోల్ మోడల్ అంటే బిసిలను మోసం చేయడమేనా, రాహుల్ గాంధీ"42 శాతం బిసి లకు అమలు చేశాం" అన్నారు మరి ఆ అమలు ఎక్కడ? దేశంలో కుల సర్వే చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని రాహుల్ చెప్పారు.ఎ మరి ఆ సర్వే లెక్కలు ఉన్నప్పటికీ బిసి రిజర్వేషన్లు తగ్గాయి ఎందుకు?అని ప్రశ్నించారు.మహారాష్ట్ర, బిహార్ ఎన్నికల్లో బిసి లను మోసం చేసిన కాంగ్రెస్ ఇప్పుడు మళ్లీ అదే తీరును కొనసాగిస్తోంది. బిసిలను నయవంచన చేసిన రేవంత్ రెడ్డి ని కొనసాగిస్తే, ఆ కుట్రలో రాహుల్‌కు భాగస్వామ్యం ఉన్నట్టే కాంగ్రెస్‌కు నిజాయితీ ఉంటే, 42 శాతం హామీని అన్ని ఎన్నికల్లో అమలు చేయాలి కామారెడ్డి బిసి డిక్లరేషన్ హామీలను వెంటనే అమలులోకి తేవాలని డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా తెలంగాణలో బిసిలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి స్థానిక ఎన్నికలను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తప్పించాలని, బిసిలకు ముఖ్యమంత్రి పదవిని ఇవ్వడం ద్వారా ఏఐసిసి తన నిజాయితీని రుజువు చేసుకోవాలని జాతీయ బిసిసంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా. ర్యాగా రుషి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు."42 శాతం బిసి లకు ఇస్తామని రెండేళ్లు డ్రామా నడిపారు. ఇప్పుడు చేతులెత్తేయడం మోసం, దగా, నయవంచన" అని అరుణ్ అన్నారు.రేవంత్ రెడ్డి కి ముఖ్యమంత్రి పదవిలో కొనసాగేందుకు నైతిక హక్కు లేదని ఆయన పేర్కొన్నారు.బిసిల విషయంలో రాహుల్ గాంధీకి నిజాయితీ ఉంటే వెంటనే రేవంత్ రెడ్డి ని తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. "ఇది ఆరంభం మాత్రమే. బిసిలను కాంగ్రెస్ మోసం చేసిన దానికి బాధ్యత తప్పదు" అన్నారు.జనవరిలో పెద్ద ఎత్తున జన సమీకరణతో 10 జనపథ్ వద్ద ముట్టడి చేస్తామని ప్రకటించారు.బిసిల డిమాండ్లు అమలయ్యే వరకు ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు."రాష్ట్రంలో అధికారానికి రావడానికి బిసిలకు అనేక హామీలు ఇచ్చారు.అధికారంలోకి వచ్చాక తోండి చెయ్యి చూపారు. హామీలు అన్నీ తుంగలో తొక్కారు.ఇది ప్రజాస్వామ్యాన్ని ఖుని చేయడం వంటిదే.బిసిలను మోసం చేసిన కాంగ్రెస్ భరతం పడతాం" అని అరుణ్ కుమార్ హెచ్చరించారు.

# తెలంగాణలో సోషల్ మీడియాలోనూ బిజెపి వెనుకబడింది

- తెలంగాణలో బిజెపి ఎదుగుదలకు అవకాశం వినియోగించుకోవడంలో విఫలమవుతున్నారు
- ప్రధాని నరేంద్రమోదీ ఆవేదన




న్యూ ఢిల్లీ డిసెంబర్ 11 (నగరనిజం న్యూస్ ): కూటమి పార్టీలు సమన్వయంతో ముందుకెళ్లున్నాయని ప్రధాని నరేంద్రమోడీ తెలిపారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సమయంలో.. ప్రాంతాల వారీగా పార్టీ ఎంపిలతో సమావేశమయ్యారు. తెలంగాణలో సోషల్ మీడియాలోనూ బిజెపి వెనుకబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో బిజెపి ఎదుగుదలకు మంచి అవకాశం ఉందని, మంచి అవకాశం వినియోగించుకోవడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పరిణామలపై ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎపిలో చంద్రబాబు నాయుడు అద్భుత పాలన సాగిస్తున్నారని అన్నారు. వైసిపిని ఇంకా టార్గెట్ చేయాలని బిజెపి ఎంపిలకు మోడీ సూచించారు. ఈ సందర్భంగా మోడీ మీడియాతో మాట్లాడుతూ.. టిడిపితో సమన్వయం బాగుందని, సోషల్ మీడియాలో మరింత చురుగ్గా వ్యవహరించాలని తెలియజేశారు. తెలంగాణలోనూ బిజెపి పార్టీ మరింత క్రియాశీకంగా..వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపక్ష పాత్రను మరింత సమర్థవంతంగా బిజెపి పోషించాలని, బిజెపి సోషల్ మీడియా కంటే.. అసదుద్దీన్ సోషల్ మీడియా బాగా పనిచేస్తోందని తెలియజేశారు. సోషల్ మీడియా ద్వారానే ప్రజలకు ఎక్కువగా చేరువవుతామని, సోషల్ మీడియా విషయంలో మరింత దృష్టి పెట్టాలని మోడీ స్పష్టం చేశారు.

# సర్పంచ్ అభ్యర్థిగా మద్యపాగ కృష్ణ గెలిపించాలని ఇంటింటి ప్రచారం.



మొయినాబాద్,డిసెంబర్ 11 (నగర నిజం): అమ్డాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మద్యంపాగ కృష్ణ ఉంగరం గుర్తుకు ఓటు వేసిగెలిపించాలని ఇంటింటి ప్రచారంలో అభ్యర్థి విజ్ఞప్తి చేస్తున్నారు. మండల పరిధిలోని అమ్డాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్నా మద్యపాగ కృష్ణ, యువ నాయకుడు మన్నె ప్రభాకర్ కలిసి అమ్డాపూర్ గ్రామంలో మహిళలు నాయకులు యువకులతో కలిసి పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా బలం బలగం మీరేనని నిరంతరం గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు గ్రామంలో సమస్యలు లేకుండా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు ప్రజలు ఆదరించి సర్పంచ్ గా గెలిపిస్తే పాలకులుగా కాకుండా సేవకునిగా పనిచేస్తారని తెలిపారు గ్రామ అభివృద్ధి ప్రజాసేవే లక్ష్యంగా సర్పంచి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఇందుకు ప్రజలందరూ సహకరించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తారని కోరుతున్నానని తెలిపారు ప్రజల ఆశీర్వాదమే నా గెలుపుకు నిదర్శనమని అన్నారు గ్రామాన్ని అని రంగాలలో అభివృద్ధి చేసి మండలంతో పాటు జిల్లా రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారంతో కృషి చేస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గోరెపల్లి గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ కైవసం

- వై. లక్ష్మి మల్లేశం ఉంగరం గుర్తుకు 343 ఓట్ల మెజార్టీ



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 11:::వికారాబాద్ జిల్లా యాలాల మండలం గోరేపల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి కుర్వ సరితపై బిఆర్ఎస్ పార్టీకి చెందిన వై. లక్ష్మి మల్లేశం ఉంగరం గుర్తుకు 343 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.అదేవిదంగా ఎనిమిది మంది వార్డ్ సభ్యులు బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందార ఎఈ సందర్భంగా నూతనంగా గెలుపొందిన గోరెపల్లి సర్పంచ్ వై. లక్ష్మి మల్లేశం మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి.. సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని వివరించారు.కుర్వ కిష్టమ్మను ఉప సర్పంచ్ గా ఎన్నుకున్నారు.అనంతరం నూతన సర్పంచ్ కు ప్రజలు, గ్రామస్తులు, నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

నగరనిజం
12,శుక్రవారం,డిసెంబర్,2025

## కత్తెర గుర్తుకు ఓటు వేయండి.. గోరటి వెంకటేశంను గెలిపించండి

**• నందివనపర్తి మాజీ ఎంపీటీసీ వర్త్యవత్ రజిత - రాజునాయక్**



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 11 ( నగరనిజం ) : బీఆర్ఎస్ అభ్యర్థులకే ప్రజలంతా పట్టం కట్టాలని నందివనపర్తి మాజీ ఎంపీటీసీ వర్త్యవత్ రజిత –రాజునాయక్ అన్నారు. గురువారం యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి గోరటి వెంకటేశంకు మద్దతుగా గ్రామంలో మాజీ ఎంపీటీసీ వర్త్యవత్ రజిత – రాజునాయక్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ... గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ మోసాలను ప్రజలంతా గమనించాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం చెందిందని దుయ్యబట్టారు. ఇప్పటికీ గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి మాత్రమే గ్రామాల్లో కనిపిస్తుందని అన్నారు. అభివృద్ధి,సంక్షేమం కేవలం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని చెప్పారు. కాంగ్రెస్ మాయమాటలు ఓటర్లు నమ్మొద్దన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గోరటి వెంకటేశంను ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. కావున గ్రామ ప్రజలంతా మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుకు ఓటు వేసి గోరటి వెంకటేశంను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆమె కోరారు. ఎన్నికల ప్రచారంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి.

**• 2వ రోజు స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం.**





నగర నిజం, వీపనగండ్ల, డిసెంబర్ 11 : ఒక్క అవకాశం ఇచ్చి సర్పంచ్ గా గెలిపిస్తే, దళిత జర్నలిస్ట్ ఫోరం గౌరవ అధ్యక్షులు, కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో వీపనగండ్ల గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తామని, గ్రామ సర్పంచ్ అభ్యర్థి మీసాల రేణుక ఎల్లేష్ అన్నారు. గురువారం వీపనగండ్ల గ్రామంలో వివిధ వార్డులలో 2వ రోజు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఏ వార్డుకు వెళ్లిన రోడ్లు, వీధిలైట్లు, మురుగు నీరుతో, ప్రజలు ఎన్నో అవస్థలు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ అభ్యర్థి మీసాల రేణుక ఎల్లేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఎంతమంది సర్పంచ్ లను గెలిపించుకున్న మా గోడు వినిపించుకునే నాధుడేలేడని స్థానిక ప్రజలు వాపోతున్నారు. సర్పంచ్ అభ్యర్థి మీసాల రేణుక ఎల్లేష్ మాట్లాడుతూ... సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే పంచాయతీరాజ్ చట్టం నుండి, గ్రామ పంచాయతీకి అధిక నిధులు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని, రాష్ట్ర ఉన్నత అధికారుల సహకారంతో వీపనగండ్ల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలు పాల్గొన్నారు.

## అత్తాపూర్ అభివృద్ధే నా ప్రాణధ్యేయం ప్రజల ఆశీర్వాదం ఉంటే ఐదేండ్లు అండగా నిలుస్తా: సర్పంచ్ అభ్యర్థి నల్లోల యాదయ్య

**• గ్రామాభివృద్ధికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక్న విద్య, వైద్య, క్రీడా రంగాల పురోగతికి ప్రత్యేక దృష్టిన్న నిరుపేదలకు సంక్షేమ పథకాల హామీన్న కుల, మత, రాజకీయ భేదాలకు అతీతంగా సేవలపై నిబద్ధత**












కుత్బుల్లాపూర్, డిసెంబర్ 11 (నగర నిజం ప్రతినిధి):"గ్రామ ప్రజల ఆశీస్సులతో గెలిస్తే, ఐదేండ్లు అత్తాపూర్ ప్రజలకు అండగా ఉంటాను. అభివృద్ధే నా లక్ష్యం, సేవే నా ధ్యేయం" అని అత్తాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నల్లోల యాదయ్య అన్నారు. గురువారం ఆయన నవాబుపేట మండలంలోని అత్తాపూర్ గ్రామంలో మద్దతుదారులతో కలిసి ఇంటింటా తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామస్తులు, మహిళలు, యువత యాదయ్యకు ఘన స్వాగతం పలికారు. ప్రతి వీధిలో, ప్రతి ఇంటి వద్ద ఆయనకు ప్రజల మద్దతు వెల్లువెత్తింది. గ్రామ ప్రజలతో మాట్లాడిన యాదయ్య, తమ ఆశలు, అభిలాషలు నెరవేర్చడానికి తాను నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు."అత్తాపూర్ అభివృద్ధి నా కల. గ్రామంలోని పేద, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు అందేలా కృషి చేస్తాను. నిరుపేదల సమస్యలను ప్రత్యక్షంగా విని వెంటనే పరిష్కరించే విధానాన్ని అమలు చేస్తాను. గ్రామంలో సీసీ రోడ్లు, త్రాగునీరు, అండర్ డ్రైనేజీ, వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలు అందించడమే కాకుండా ప్రతి కుటుంబం సంతోషంగా జీవించేలా చర్యలు తీసుకుంటాను" అని యాదయ్య పేర్కొన్నారు.అలాగే ఆయన విద్య, వైద్య రంగాలపైనా విశేష దృష్టి సారిస్తానని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని, గ్రామ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సౌకర్యాలు మెరుగుపరుస్తానని హామీ ఇచ్చారు."యువత భవిష్యత్తు దిశగా సాగేందుకు క్రీడా ప్రాంగణం, గ్రంథాలయం ఏర్పాటు చేస్తాను. ప్రతి యువకుడిలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి అవకాశాలు కల్పిస్తాను. మహిళా స్వావలంబనకు సహకరించే పథకాలను ప్రోత్సహిస్తాను. గ్రామంలోని ప్రతీ వర్గానికీ సమాన ప్రాధాన్యత ఇస్తూ కుల, మత భేదాలు లేకుండా అందరికీ సేవ చేస్తాను" అని యాదయ్య తెలిపారు.ప్రజా సంక్షేమమే తన రాజకీయ జీవన మార్గమని, ప్రజల మద్దతు మాత్రమే తన బలం అని యాదయ్య స్పష్టం చేశారు. ప్రజల కష్టసుఖాలలో ఎల్లప్పుడూ భాగస్వామిగా ఉంటానని హామీ ఇచ్చారు.అత్తాపూర్ గ్రామం బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు అత్తాపూర్ నాగేందర్ గౌడ్ మాట్లాడుతూ "గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేసే నాయకుడు నల్లోల యాదయ్య. అత్తాపూర్ గ్రామాన్ని కొత్త దిశలో తీసుకెళ్లగల సమర్థ నాయకుడు. ఆయనను ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిద్దాం" అని గ్రామ ప్రజలను పిలుపునిచ్చారు.ఎన్నికల ప్రచారంలో గ్రామ పెద్దలు, మహిళా సంఘ ప్రతినిధులు, యువతతో పాటు అనేకమంది ప్రజలు పాల్గొన్నారు. గ్రామంలో ప్రజల్లో ఉత్సాహం నెలకొంది. ఎక్కడ చూసినా ఉంగరం గుర్తుకు మద్దతు నినాదాలు మారుమ్రోగాయి.యాదయ్య మాట్లాడుతూ చివరగా "ప్రజల ఆశీర్వాదం ఉంటే అత్తాపూర్‌ను అభివృద్ధి పథంలో నడిపించి ఆదర్శ గ్రామంగా మార్చుతాను. నా లక్ష్యం పదవి కాదు ం సేవ. ప్రతి ఇంటి తలుపు తట్టి, ప్రతి మనసులో నమ్మకం నింపేందుకు వచ్చిన సేవకుడిని మాత్రమే. అందుకే గ్రామ ప్రజలందరూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలి" అని కోరారు.

## నందిగామ మండలంలో వివిధ గ్రామ సర్పంచ్ ఫలితాలు



















షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 11 నగరనిజం: నందిగామ మండలంలో జరిగిన గ్రామ సర్పంచ్ ఎన్నికలలో పలు గ్రామాల ఫలితాలు విడుదలయ్యాయి. ప్రతి గ్రామంలో ఓటర్లు ఆసక్తిగా పాల్గొనడంతో భారీగా పోలింగ్ నమోదైంది. ఇప్పటివరకు వచ్చిన ఫలితాల ప్రకారం గెలుపొందిన సర్పంచులు ఇలా ఉన్నారు:
నందిగామ కొమ్ము కృష్ణ (కాంగ్రెస్ అభ్యర్థి) మేక గూడా రమావత్ రాజు (బిఆర్ఎస్ అభ్యర్థి) రంగాపూర్ గోవు అంజమ్మ (బిఆర్ఎస్ అభ్యర్థి)
చాకలిదాని గుట్ట తండా గబ్రు చోవన్,అప్పారెడ్డి గూడ మల్లేష్ (కాంగ్రెస్ అభ్యర్థి)
వీర్లపల్లి చిందం పాండు (బిఆర్ఎస్ అభ్యర్థి) మొదల్లగూడ అరుణ రాజు (బిఆర్ఎస్ అభ్యర్థి)
ఈదులపల్లి గణేష్ గౌడ్ (బిఆర్ఎస్ అభ్యర్థి)
మోత్కలగూడెం జెట్ట లావణ్య రమేష్ (బిఆర్ఎస్ అభ్యర్థి)
మామిడిపల్లి హనుమంత్ రెడ్డి (బిఆర్ఎస్ అభ్యర్థి)
శ్రీనివాసులు గూడా కుమ్మరి పద్మమ్మ (బిఆర్ఎస్ అభ్యర్థి)
వెంకమ్మగూడ గొర్లపల్లి అశోక్ (టిఆర్ఎస్ అభ్యర్థి)
చేగూరు మంకాల శ్రీశైలం (కాంగ్రెస్ అభ్యర్థి)
బండోను కూడా జెట్ట కుమార్ (టిఆర్ఎస్ అభ్యర్థి)
బుగ్గోని గూడా బుగ్గ సాలయ్య (కాంగ్రెస్ అభ్యర్థి)
తాళ్లగూడ గోవింద గౌడ్ (కాంగ్రెస్ అభ్యర్థి)
నర్సప్పగూడ కొడిచర్ల రాజేశ్వరి శ్రీనివాస్,అంతిరెడ్డి గూడ గడ్డల మంజుల గిరి (టిఆర్ఎస్ అభ్యర్థి)
గ్రామంలో ఉద్రిక్తతలు లేకుండా శాంతియుత వాతావరణంలో కౌంటింగ్ జరుగుతోందని అధికారులు తెలిపారు.

**వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ గొల్లపల్లి అశోక్,**
**బుగ్గోనీ గూడ గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్య**
**తాళ్లగూడ సర్పంచ్ గా గోవింద్ గౌడ్ గెలుపు**
**చాకలి దాని. గుట్ట తండా గ్రామ సర్పంచిగా గబ్రు చౌహాన్ మెజారిటీతో గెలుపు**
**చేగురు గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం గెలుపు ( కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి )**
**బండోనిగూడ గ్రామ సర్పంచ్ జెట్ట కుమార్ విజయం ( బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి )**
**మేకగూడ సర్పంచ్ గా రామావత్ మారు - రాజు నాయక్ ఘన విజయం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి**
**నందిగామ సర్పంచి అభ్యర్థి కొమ్ము కృష్ణ గెలుపు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి**
**మొత్కుల గూడా గ్రామ సర్పంచ్ జట్ట రమేష్ ఘనవిజయం టిఆర్ఎస్ పార్టీ.**

## మియాపూర్‌లో తేజేశ్ నాయుడు, చందు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా





కుత్బుల్లాపూర్, డిసెంబర్ 11 (నగర నిజం ప్రతినిధి):మియాపూర్‌లో ఎస్ఆర్ ఎస్టేట్ నివాసి తేజేశ్ నాయుడు గారు, మియాపూర్ గ్రామానికి చెందిన చందు గారి జన్మదిన వేడుకలు మంగళవారం సాయంత్రం ఆనందోత్సాహాలతో నిర్వహించబడ్డాయి. వేడుకలకు కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ శ్రీ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూలతో అలంకరించిన ప్రాంగణంలో జన్మదిన శుభాకాంక్షల నడుమ తేజేశ్ నాయుడు, చందు గారు కేక్ కట్ చేశారు. అనంతరం హాజరైన అతిథులను ఆతిథ్యమిచ్చి సత్కరించారు.స్నేహితులు, అభిమానులు వారిద్దరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఫోటోలు దిగారు. సాయంత్రం సంగీతం, కేక్ కట్టింగ్, సరదా సంభాషణలతో వేడుక సందడిగా సాగింది.ఈ సందర్భంగా గోకినేపల్లి రమేష్, వంశీ, సతీష్, రత్నాచారి, సాయి నిఖిల్, రాకేష్, ఉదయ్ కుమార్, సుష్మంత్, జయ్, గిరి తదితరులు పాల్గొన్నారు. వేడుక మొత్తం స్నేహం, ఆనందం, ఉత్సాహం నింపి మియాపూర్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.


## మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ రెండో బీసీ సర్పంచ్‌గా చిట్యాల లక్ష్మణ్



మల్లాపూర్ మండలం డిసెంబర్ 11(నగర నిజం) జగిత్యాల జిల్లా మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ రెండో బీసీ సర్పంచ్ గా చిట్యాల లక్ష్మణ్ 263 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. గత సర్పంచ్ ఎన్నికల్లో మల్లాపూర్ లో వేలం పాట జరిగినందున ఎన్నికను రద్దు చేయడంతో ఏడేళ్లుగా గ్రామానికి సర్పంచ్ లేకుండా పోయారు. కాగా ,ఈ ఎన్నికల్లో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు అనే నినాదంతో బరిలోకి దిగిన చిట్యాల లక్ష్మణ్ గెలుపొందారు. అంతకుముందు మొదటి బీసీ సర్పంచిగా కీ. శే . ముద్దం లక్ష్మీనారాయణ గౌడ్ ఎన్నికయ్యారు.

## ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవాలు నిషేధం

**• జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11 నగర నిజం :ఎన్నికల ఫలితాలు వచ్చినా ర్యాలీలు, బైక్ శోభాయాత్రలు పూర్తిగా నిషేధం
నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అన్నారు.జిల్లాలో మూడు దశల పంచాయతీ ఎన్నికల పూర్తి ప్రక్రియ ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోనే కొనసాగుతుందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా పేర్కొన్నారు.తొలి దశ ఫలితాలు వచ్చినా గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, భారీ సభలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు, డీజేలు వంటి వేడుకలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని తెలియజేశారు.ఎంసీసీ కొనసాగుతున్నంతకాలం ఈ ఆంక్షలను తప్పనిసరిగా పాటించాల్సిందే.నియమాలను అతిక్రమించే వారిపై వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత. శాంతియుత వాతావరణం కోసం ప్రజలు, నాయకులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ కోరారు.

## గ్రామాభివృద్ధి కోసం ఉంగరం గుర్తుకుద ఓటు వేయండి: మన్నె కళ్యాణ్



మెదక్ బ్యూరో / నగర నిజం : మనోహరాబాద్(తూప్రాన్)కొనాయిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మన్నె కళ్యాణ్ గ్రామ అభివృద్ధి కోసం ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. గురువారం గ్రామంలో సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు, యువత పాల్గొన్న భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మన్నె కళ్యాణ్ మాట్లాడుతూ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహకారంతో జరుగుతున్న అభివృద్ధికి తన వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో పోటీలో ఉన్నానని తెలిపారు. సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామ సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని దేవాలయాల నిర్మాణం, గ్రామ తాగునీటి సమస్య పరిష్కారానికి ఫిల్టర్ వాటర్ మిషన్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.అదే విధంగా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, యువత భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. ప్రతి ఓటరు మద్దతు తెలుపుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

పెంజర్ల గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ విజయం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి
తీగాపూర్ లో జయప్రద జగన్మోహన్ రెడ్డి గెలుపు
టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గూడూర్ సర్పంచ్ గా దయానంద్ గుప్తా గెలుపు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి
మల్లాపూర్ గ్రామ సర్పంచ్ గా చిట్టేడి నరసింహారెడ్డి గెలుపు స్వతంత్ర
వైయం తాండ కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ గా గోవిందు నాయక్ గెలుపు
సిద్దాపూర్ కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ గా బాసు నాయక్ గెలుపు













మల్లాపూర్ గ్రామ సర్పంచ్ గా చిట్టేడి నరసింహారెడ్డి గెలుపు స్వతంత్ర



వైయం తాండ కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ గా గోవిందు నాయక్ గెలుపు



సిద్దాపూర్ కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్‌గా బాసు నాయక్ గెలుపు



మక్తగూడ గ్రామ సర్పంచ్ శ్రీరాములు యాదవ్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి

# కొత్తూరు మండలంలో 12 పంచాయతీల్లో సర్పంచ్ ఎన్నికల ఫలితాలు

షాద్‌నగర్, 11 డిసెంబర్ (నగర నిజం): కొత్తూరు మండలంలో 12 పంచాయతీల్లో సర్పంచ్ ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి.కొత్తూరు మండల పరిధిలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఈసారి ప్రజలు తమ అభిప్రాయాన్ని స్పష్టంగా వెలిబుచ్చుతూ 12 గ్రామాలకు కొత్త సర్పంచ్‌లను ఎన్నుకున్నారు. ప్రతి పంచాయతీలో భారీ సంఖ్యలో ఓటర్లు పాల్గొనగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తయ్యాయి.కొత్తూరు మండలంలో విజయం సాధించిన సర్పంచ్‌లు1. మక్తగూడా %-% బోకుల శ్రీరాములు, 2. గూడూరు %-% ఉప్పల దయానంద్ గుప్తా, 3. మల్లాపూర్ %-% చిట్టెడి నరసింహారెడ్డి, 4. మల్లాపూర్ తండా %-% ఆంగోత్ మీనాక్షి, 5. తీగాపూర్ %-% బీరంగూడ జయప్రద రెడ్డి, 6. ఇనుముల్ నర్వ %-% లావుద్యా లలిత నాయక్, 7. కొడిచర్ల తండా %-% కొర్ర శాంతి,8. కొడిచర్ల %-% దయ్యాల నర్సమ్మ,9. పెంజర్ల %-% ఎర్రోళ్ల జగన్,10. శేరిగూడ భద్రాయపల్లి %-% మల్ రెడ్డి సుమిత్ర,11. సిద్దాపూర్ %-% విస్లావత్ బాసు నాయక్,12. ఏనుగుమడుగు తండా %-% పాత్లావత్ గోవిందుకొత్త సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇస్తున్నారు. ఎన్నికల ప్రక్రియలో సహకరించిన అధికారులు, సిబ్బందిని మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## అభివృద్ధి కోసం కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి: సర్పంచ్ అభ్యర్థి చంద్రశేఖర్ ముదిరాజ్





మెదక్ బ్యూరో : నగర నిజం : మనోహరాబాద్ మండలం కొనాయిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ ఇంటింటా ప్రచారంలో మాట్లాడుతూగ్రామ అభివృద్ధి కోసం కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు.గ్రామంలో నెలకొన్న సమస్యలను అత్యంత వేగంగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నానని తెలిపారు. విద్యార్థులకు స్వంత నిధులతో బస్సు సౌకర్యం అందిస్తానని హామీ ఇచ్చారు. యువతకు విద్య, ఉద్యోగాల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటానని చెప్పారు.ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు చేరేలా పనిచేస్తానని, ఇండ్లు లేని పేదలకు ఇళ్లు వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. మహిళలు, యువత, రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనం పొందాలంటే కత్తెర గుర్తుకు మద్దతు ఇవ్వాలని కోరారు.పరిశ్రమల్లో పని చేసే కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రత్యేక దృష్టి పెడతానని చంద్రశేఖర్ ముదిరాజ్ హామీ ఇచ్చారు. అభివృద్ధి కోసం కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.

**షాద్‌నగర్, 11 డిసెంబర్ (నగర నిజం): కొత్తూరు మండలంలో 12 పంచాయతీల్లో సర్పంచ్ ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి.కొత్తూరు మండల పరిధిలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఈసారి ప్రజలు తమ అభిప్రాయాన్ని స్పష్టంగా వెలిబుచ్చుతూ 12 గ్రామాలకు కొత్త సర్పంచ్‌లను ఎన్నుకున్నారు. ప్రతి పంచాయతీలో భారీ సంఖ్యలో ఓటర్లు పాల్గొనగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తయ్యాయి.**

# కాలాకల్ గ్రామంలో ఇంటింటాలో ప్రచారంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు అక్ష రెడ్డి

• గౌను గుర్తు సర్పంచ్ అభ్యర్థి పురం మౌనిక రవీందర్ కుమార్ను భారీ మెజారిటీతో గెలిపించండి.





సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షురాలు అక్ష రెడ్డి గురువారం కాలాకల్ మేజర్ గ్రామపంచాయతీలో మూడు గంటల పాటు ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. గౌను గుర్తు పై ఉన్న సర్పంచ్ అభ్యర్థి పురం మౌనిక రవీందర్ కుమార్ కు మద్దతు తెలుపుతూ గ్రామ ప్రజలను ఆహ్వానించారు.ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ గత గీతారెడ్డి హయాం నుంచి కాలాకల్ గ్రామం కాంగ్రెస్‌కు బలమైన స్థావరమని, ఆ విశ్వాసాన్ని కొనసాగించాలని కోరారు. గౌను గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని బలపరచాలని ప్రజలకు పిలుపునిచ్చారు.గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రభుత్వ పథకాల సమస్యలు పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇందిరా ఇండ్లు వంటి అంశాలను తమ దృష్టికి తీసుకురావాలని అక్ష రెడ్డి సూచించారు. త్వరలోనే వీటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# రంగారెడ్డి జిల్లా కోర్టులో బీసీ జన బోజనాల పోస్టర్ విడుదల



ఎల్బీనగర్, డిసెంబర్ 11, (నగర నిజం) రంగారెడ్డి జిల్లా కోర్టు పరిధిలో ఈ నెల 28న జరగనున్న బీసీ జన బోజనాలు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ దుగుంట్ల శ్రీధర్ మాట్లాడుతూ, బీసీల ఐక్యతను చాటేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో సాధారణ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను పార్టీలకు అతీతంగా గెలిపించేందుకు అందరూ కృషి చేయాలని, అలా ఐక్యంగా నిలబడినప్పుడే రిజర్వేషన్ల సాధన సాధ్యమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం జనరల్ సెక్రటరీ పొన్నం దేవరాజు, న్యాయవాదులు దూడల నరసింహ, శ్రీనివాస్, రామకృష్ణ, బీసీ సంఘం నాయకులు చామకూర రాజు, జెట్టి అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బండరావిరాల గ్రామ పంచాయతీలో జోరుగా ఇంటింటి ప్రచారం

## బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి

### కందికంటి విజయకుమార్ కత్తెర గుర్తుతో ఇంటింటి విస్తృత ప్రచారం



అబ్దుల్లాపూర్ మెట్ , బండరావిరాల, 11 డిసెంబర్,(నగర నిజం) : అబ్దుల్లాపూర్ మెట్ మండలం బండరావిరాల గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కందికంటి విజయకుమార్ కత్తెర గుర్తుతో ఇంటింటి ప్రచారం విస్తృతంగా కొనసాగిస్తున్నారు. ఈనెల 17న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఆయన గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలకు తన సంకల్పాన్ని తెలియజేశారు. ఆయన బలపరిచిన అన్ని వార్డు సభ్యులు కూడా తమ తమ వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు.విజయకుమార్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రజలు తాము బలపరిచిన అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రతి కుటుంబం అభివృద్ధి పథంలో నడవాలంటే బలమైన స్థానిక పాలన అవసరమని తెలిపారు. • **బలపరచిన వార్డు సభ్యుల వివరాలు** ఒకటవ వార్డు బోదాసు నరసింహ బోసు గౌను గుర్తు ,రెండవ వార్డు కోదాసు సబిత రమేష్ గ్యాస్ పొయ్యి గుర్తు,మూడవ వార్డు కన్నె భరత్ యాదవ్ స్టూలు గుర్తు,నాలుగో వార్డు యడవల్లి సుష్మిత రమేష్ గుప్తా స్టూలు గుర్తు,ఐదో వార్డు ఏర్పుల హరికృష్ణ స్టూలు గుర్తు,ఆరో వార్డు కందికంటి అనూష ప్రవీణ్ గౌను గుర్తు,ఏడవ వార్డు నాగిళ్ల శివకుమార్ స్టూలు గుర్తు,ఎనిమిదో వార్డు గుండ్ల భవాని శివ ముదిరాజ్ గౌను గుర్తు,తొమ్మిదో వార్డు ఏమ్మల శివశంకర్ గౌను గుర్తు,పదో వార్డు దూసరి శంకర్ ముదిరాజ్ స్టూలు గుర్తు,ఈ గుర్తులపై ఓటు వేసి తాను బలపరిచిన అభ్యర్థులందరినీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజయకుమార్ ప్రజలను కోరారు.

